పత్రికా ప్రకటన-1 రంపచోడవరం అక్టోబరు 19.2019.

ఏజెన్సీకి సంబంధించి మూడు గిరిజన తెగల కులాల విచారణ ప్రక్రియను శనివారం స్దానిక ఐటిడిఎ సమావేశపు హాలులో నిర్వహించినట్లు జిల్లా గిరిజన తెగలకు చెందిన ।కులాల విచారణ కమిటీ అధ్యక్షులు మరియు ఐటిడిఎ పి.ఓ నిషాంత్‌కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా అర్హులకు ఎటువంటి అన్యాయం జరుగకుండా అన్ని స్దాయిలలో కులాల విచారణ ప్రక్రియను పక్కాగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే అర్హులు అందరికి న్యాయం చేకూర్చుతూ రాజ్యాంగపరంగా సంక్రమించిన రిజర్వేషన్లు ప్రకారం రాయితీలు సకాలములో పొందేందుకు అవసరమైన చర్యలు కమిటి ఎప్పటికప్పుడు తీసుకుంటుందన్నారు. వంశ వృక్షం, తాత, ముతాతల వివరాలు, ఇంటిపేర్లు, వారి వారి వివాహాలు ఏయే కులాలకు చెందిన అబ్బాయిలు, అమ్మాయిలతో జరిగాయన్న కోణంలో విచారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా అభ్యర్దులు సమర్పించిన దృవపత్రాలు కూడా పూర్తిగా విచారించడం జరుగుతొందన్నారు. కొన్ని క్లెయిమ్స్‌కు సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్దులు నివశిస్తున్న గ్రామంలోని గ్రామస్దులు ద్వారా కూడా విచారణను కొనసాగిస్తూ అర్హులకు కులదృవీకరణ పత్రాలు జారీచేయడం జరుగుతుందన్నారు. ఈ విచారణలో అభ్యర్దులు తరపు వాదనలు కూడా విచారణ కమిటీకి వివరించారు. ఈ కార్యక్రమంలో విచారణ కమిటీ సభ్యురాలు గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకురాలు ఎం. సరస్వతి, ఉప తాహసిల్దారు ఆర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పోటోలు -2